క్లుప్తంగా

యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియామకం



సిరికొండ: యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా జగదాంబ తండాకు చెందిన రవి నాయక్ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని రవికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. రవి నాయక్ బంజారా శక్తి మూమెంట్ సంస్థ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. యూత్ కాంగ్రెస్ రూరల్ నియోజకవర్గ కన్వీనర్ ఉమ్మాజీ నరేష్, నర్సింలు, రాజేష్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ..

ఇందల్వాయి: తిర్మన్‌పల్లి గ్రామ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అన్నారం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గోపు గోపాల్, కోశాధికారిగా సాదు రవి, ప్రధాన కార్యదర్శిగా చింతల కిషన్, సలహాదారులుగా బొక్క గంగాధర్, సాయిరెడ్డి ఎన్నికయ్యారు.

గంగపుత్ర సంఘం మండల కమిటీ..

ఇందల్వాయి: ఇందల్వాయి మండల గంగపుత్ర సంఘం నూతన కమిటీని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన పంపరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పల్లికొండ ప్రవీణ్, దుబ్బాక స్వామి, కార్యదర్శిగా పిప్పెర హనుమంతు, కోశాధికారిగా మైస హనుమంతు ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు.

పూలే జయంతి వేడుకలు



నిజామాబాద్ సిటీ: శబ్ద తరంగిణి ఆధ్వర్యంలో శనివారం జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక సరస్వతి నగర్ శబ్ద తరంగిణి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఆచార్యుడు షేర్ల దయానంద్ మాట్లాడుతూ..బడుగు, బలహీన వర్గాలు బాగుపడాలని, వారి జీవితాలలో జ్యోతులు వెలగాలని శ్రమించిన గొప్ప మానవతా వాది మహాత్మా పూలే అన్నారు. బీడీ కార్మిక నాయకుడు రాపెల్లి శ్రీనివాస్, రిటైర్డు ఇంజనీర్ ప్రకాశ్‌గౌడ్, కవి, రచయిత పోత్నూర్ లక్ష్మణ్, డి భాస్కర్, సుంకె రవీందర్, డీపీవో బొడ్డు దయానంద్, చిట్స్ దయానంద్, సేర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఏపీడీ సంజీవ్‌కు నివాళులు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మంచిప్పలో ఏపీడీ సంజీవ్‌కుమార్ మృతిచెందడంతో ఆయన చిత్రపటానికి గ్రామస్తులు శనివారం ఘన నివాళులర్పించారు. సంజీవ్‌కుమార్ 20 ఏళ్లు ఉమ్మడి నిజామాబాద్ మండలంలో అనేక సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ సర్పంచ్ సిద్ధార్థ, మాజీ ఉపసర్పంచి జగదీశ్, మండల కో–ఆప్షన్ అజీమ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

నిజామాబాద్‌రూరల్: కాలూరు గ్రామానికి చెందిన మగుబూస లలిత అదృశ్యమైనట్లు ఎస్సై మహేశ్ పేర్కొన్నారు. వివరాలు.. మగుబూస లలితకు 15 సంవత్సరాల క్రితం మోపాల్ మండలంలోని కులాస్‌పూర్‌కు చెందిన జలేందర్‌తో వివాహం జరిగింది. లలిత భర్త మూడు సంవత్సరాలుగా గల్ఫ్ దేశంలో బతుకుదెరువు కోసం వెళ్లాడు. పిల్లలు, అత్తమామలతో కలిసి కులాస్‌పూర్ గ్రామంలో ఉంటున్న లలిత ఈనెల 7న తన అత్తతో చిన్నగొడవ పడి కాలూరు గ్రామానికి వచ్చింది. తీవ్ర మనస్తాపానికి గురైన లలిత 9న ఇంటిలో ఎవరూ లేని సమయంలో బయటకు వెళ్లిపోయిందని ఆమె అన్న గంగాధర్‌లు పేర్కొన్నారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మొబైల్ అప్పగింత

మోపాల్(నిజామాబాద్‌రూరల్): సిరికొండ మండలంలోని గడ్కోల్‌కు చెందిన నిమ్మ రాజుల రజిత తన భర్త సంతోష్‌కు ఫోన్ ఎస్సై గంగాధర్ శనివారం అప్పగించారు. ఎస్సై తెలిపిన వివరాలు.. రజిత ఫోన్, నర్సింగ్‌పల్లిలోని ఇందూరు తిరుమల ఆలయంలో పోయింది. వెంటనే మోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో టెక్ టీమ్ కానిస్టేబుల్ జ్యోత్స్న, ఓఎస్ రవితేజ ఫోన్ వాడుతున్న వ్యక్తిని పట్టుకున్నారు. ఫోన్‌ను తీసుకుని బాధితుడు సంతోష్‌కు అప్పగించారు. ఫోన్ పట్టుకోవడంతో చురుకుగా వ్యవహరించిన సిబ్బందిని ఎస్సై గంగాధర్ అభినందించారు.

భౌతిక దాడులు చేయొద్దు

- పిల్లల్ని కిడ్నాప్ చేసే ముఠాలు తిరుగుతున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం
- పోలీసుల ఆధ్వర్యంలో పలుచోట్ల అవగాహన కార్యక్రమాలు



జక్రాన్‌పల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై తిరుపతి



సిర్నాపల్లిలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఇందల్వాయి: పిల్లల్ని కిడ్నాప్ చేసే ముఠాలు గ్రామాల్లో తిరుగుతున్నాయని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఇందల్వాయి ఇన్‌చార్జి ఎస్సై మనోజ్ అన్నారు. ఈ విషయంపై ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సిర్నాపల్లిలో శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ సీపీ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారని, అనుమానితులపై పోలీసులకు సమాచారం అందించాలి కానీ భౌతిక దాడులు చేయవద్దని ప్రజలకు సూచించారు. భౌతిక దాడులు చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. వీడీసీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

జక్రాన్‌పల్లి: సోషల్ మీడియాలో కిడ్నాప్‌లకు సంబంధించి వైరల్ అవుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఎస్సై తిరుపతి సూచించారు. శనివారం జక్రాన్‌పల్లి, అర్గుల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గతంలో ఎక్కడో జరిగిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని, అలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదన్నారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: కిడ్నాప్ చేసే ముఠాలు తిరుగుతున్నాయని జరుగుతున్న వదంతులను నమ్మవద్దని ఎస్సై రమేష్ తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా పిల్లల కిడ్నాప్ ఘటనలు జరగలేదని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత, గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. వారిపై గ్రామస్తులు దాడులు చేయవద్దని, ఎవరైనా దాడులకు పాల్పడితే కేసులు నమోదవుతాయన్నారు. 87126 59857 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.

దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు మద్దతు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న తెయూ అవుట్ సోర్సింగ్ సిబ్బంది



బీఎల్ఎఫ్ కార్యాలయంలో..



సిరికొండలో ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

డిచ్‌పల్లి: ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు తెలంగాణ యూనివర్సిటీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం కార్యదర్శి బికోజీ తెలిపారు. శనివారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద ఐఎఫ్‌టీయూ నాయకులతో కలిసి సమ్మె కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ నాయకులు మాట్లాడారు. 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో వర్సిటీ పరిధిలోని అన్ని క్యాంపస్‌ల ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఐఎఫ్‌టీయూ నేతలు శివకుమార్, ఉద్యోగులు మధులిక, సురేష్, రవీందర్‌నాయక్, బబ్లు, తదితరులున్నారు.

బీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో..

ఖలీల్‌వాడి: నగరంలోని బీఎల్ఎఫ్ జిల్లా కార్యాలయంలో శనివారం ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రాలను బీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలన్నారు. బీఎల్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ప్రశాంత్, బి.ప్రసాద్, చిన్న గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

బంద్‌ను జయప్రదం చేయాలి

సిరికొండ: ఈ నెల 16న చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయు జిల్లా సమాయ కార్యదర్శి రమేష్ కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బంద్ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మతతత్వ రాజకీయాలతో ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతున్నాని అన్నారు. కార్యక్రమంలో దామోదర్, సాయారెడ్డి, లింబాద్రి, రమేష్, అనీస్, కిషోర్, రాములు పాల్గొన్నారు.

సొసైటీ ఆస్తులను పరిరక్షించుకుంటాం

సుభాష్‌నగర్: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి బీటీఎన్‌జీవోస్ హౌజింగ్ సొసైటీ ఆస్తులను పరిరక్షించుకుంటామని, ఆర్చ్‌లను కూలగొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ శనివారం పేర్కొన్నారు. 2008లో ఉమ్మడి ఏపీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉద్యోగులకు గచ్చిబౌలిలో ఇళ్ల స్థలాలు కేటాయించి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. బీటీఎన్‌జీవోఎస్ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, సభ్యులపై చేస్తున్న నిరాధారమైన ఆరోపణలను నమ్మవద్దని, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సొసైటీ సభ్యులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

15న సెలవుదినం ప్రకటనపై హర్షం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవుదినంగా ప్రకటించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి జాతీయ బంజారా మిషన్ ఇండియా ప్రధాన కార్యదర్శి కెతావత్ సురేష్ నాయక్ శనివారం హర్షం వ్యక్తంచేశారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల గిరిజనులకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టిందని ఆరోపించారు. ఇచ్చిన హామీ మేరకు బంజారాలకు గౌరవమిచ్చి సెలవుదినంగా ప్రకటించడం సంతోషంగా ఉందని, ధన్యవాదాలు తెలియజేశారు.

అక్రమంగా మొరం రవాణా చేయొద్దు

సిరికొండ: అనుమతి లేకుండా ఇసుక, మొరం రవాణా చేయవద్దని తహసీల్దార్ రవీందర్‌రావు సూచించారు. స్థానిక తహసీల్ కార్యాలయంలో గ్రామాభివృద్ధి కమిటీలతో అవగాహన సమావేశం శనివారం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ఇసుక, మొరం రవాణాకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని తెలిపారు. అనుమతి లేకుండా రవాణా చేసినట్లయితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మార్ఐ నాగన్న ఉన్నారు.

'గృహజ్యోతి'పై అవగాహన

నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంపై విద్యుత్ వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపడుతున్నారు. శనివారం నగరంలోని ముగ్గురు ఏడీఈల ఆధ్వర్యంలో పలు సెక్షన్ల పరిధిలో అవగాహన కల్పిస్తూ వివరాలు సేకరిస్తున్నారు. ఇన్‌చార్జి డీఈటీ వెంకటరమణ సైతం ఏ విధంగా జరుగుతుందో పరిశీలన చేపట్టారు. ఏడీఈలు చంద్రశేఖ ర్, తోట రాజశేఖర్, వీరేశం, ఏఈలు సుమిత, శ్రీని వాస్, గంగాశేఖర్, నాగేష్, ఎండీ రవూఫ్ పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రజాపంథా నేతలు

డిచ్‌పల్లి: మార్చి 3, 4, 5వ తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యతా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ..భారత దేశంలోని 14 రాష్ట్రాల్లో విస్తరించిన సీపీఐఎంఎల్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ రివల్యూషనరీ ఇన్సియేటివ్ మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీలు విలీనమై సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీగా ఏర్పడుతున్న సందర్భంగా ఈ ఐక్యతా జాతీయ మహాసభలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజాపంథా కార్యదర్శి మురళి, గంట రాజేందర్, మోహన్, రాందాస్ పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలు చేయడం సరికాదు



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రాజన్న

సిరికొండ: సిరికొండ సొసైటీ చైర్మన్ గంగారెడ్డిపై డైరెక్టర్లు అవినీతి ఆరోపణలు చేయడం సరికాదని వైస్ ఎంపీపీ తోట రాజన్న అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. చైర్మన్ అవినీతిపరుడైతే నాలుగేళ్ల నుంచి మీరు ఏం చేశారని ప్రశ్నించారు. అవిశ్వాసం పెట్టుకోవచ్చు కాని అవినీతి ఆరోపణలు చేయడం తగదన్నారు. తూంపల్లి సొసైటీ వైస్ చైర్మన్ అబ్బాస్, కొండూర్ మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం



డిచ్‌పల్లి: నడిపల్లిలో వనదుర్గాదేవి పెద్దమ్మ ఆలయం 16వ వార్షికోత్సవాన్ని ముదిరాజ్ సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో దుర్గాదేవికి అర్చన, హారతి, యజ్ఞం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు దయానంద్, జంలం రాకేష్, తదితరులున్నారు.

రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలి



బైక్ ర్యాలీ చేపట్టిన పోలీసులు, టోల్‌ప్లాజా సిబ్బంది

ఇందల్వాయి: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పక పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ సూచించారు. ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై శనివారం ఏసీపీ, డిచ్‌పల్లి సీఐ మల్లేశ్ ఆధ్వర్యంలో ఇందల్వాయి పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హైవేపై బైక్ ర్యాలీ నిర్వహించారు. టోల్‌ప్లాజా సిబ్బంది, ఇందల్వాయి ఇన్‌చార్జి ఎస్సై మనోజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టూడెంట్ కేబినేట్ ఎన్నికలు

నిజామాబాద్ రూరల్: గూపన్‌పల్లి పాఠశాలలో స్టూడెంట్ కేబినేట్ ఎన్నికలు నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమైనవని, ఓటు హక్కుపై అవగాహన విద్యార్థులు పాఠశాల వయసులోనే పెంపొందించుకోవాలని గూపన్‌పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శకుంతలా దేవి అన్నారు. శనివారం పాఠశాలలో స్టూడెంట్ కేబినేట్‌ను ఎన్నుకోవడానికి ఎన్నికలు నిర్వహించారు. శకుంతలా దేవి మాట్లాడుతూ.. భవిష్యత్తులో నిజాయితీగల నాయకులను ఎన్నుకునే అవగాహనను విద్యార్థులకు కల్పించడం పాఠశాల బాధ్యత అన్నారు. స్టూడెంట్ కేబినేట్‌లో ఎన్నికైన విద్యార్థులను ఆమె అభినందించారు. హెడ్ బాయిగా సాయి కార్తీక్, డిప్యూటీగా అబ్దుల్ రెహమాన్, హెడ్ గర్ల్‌గా అనుష్క, డిప్యూటీగా అఖిల, డిసిప్లిన్ సెక్రెటరీగా హబీబా, డిప్యూటీగా కల్యాణ్ రామ్, ఫుడ్ అండ్ వాటర్ సెక్రటరీగా సానియా, డిప్యూటీగా శ్రీకాంత్, కల్చరల్ అండ్ గేమ్స్ సెక్రటరీగా ఆసిఫా, డిప్యూటీగా భరత్ ఎన్నికయ్యారు. ఉపాధ్యాయులు మంజులత, జయసాగర్, కృష్ణారెడ్డి, శ్రీరామ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3న జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు



నిజామాబాద్‌నాగారం: జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు మార్చి 3న నగరంలోని పద్మశాలి ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు దీకొండ యాదగిరి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. యాదగిరి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా పద్మశాలి సంఘం సలహాదారులు డాక్టర్ సత్యనారాయణను ఎన్నికల అధికారిగా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి 16 వరకు నామినేషన్ల స్వీకరణ,17న స్క్రూటినీ, 18 నుంచి 19 వ తేదీ వరకు ఉపసంహరణ ఉంటుందని చెప్పారు. సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పుల్గం హన్మాండ్లు, సలహాదారులు రాపెల్లి గురు చరణ్, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

డిచ్‌పల్లి: బర్ధిపూర్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన హరిహర క్షేత్ర బ్రహ్మోతవాలు ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. పరాకుశం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఈ నెల 14 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు పెద్దెత్తున భక్తులు, హాజరుకానున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయనున్నారు.

మహిళల రక్షణ కోసమే షీటీంలు



పాల్గొన్న షీటీం, రోటరీ క్లబ్(జేమ్స్) సభ్యులు

నిజామాబాద్ సిటీ: సమాజంలో మహిళల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని మూడో టౌన్ ఎస్సై ప్రవీణ్ అన్నారు. శనివారం రోటరీ క్లబ్(జేమ్స్) ఆధ్వర్యంలో నగర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో షీ–టీంల ప్రాముఖ్యత గురించి కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..విద్యార్థినులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టు చేసి చట్ట ప్రకారంగా శిక్షించటం, ఈవ్ టీజర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం షీటీంల ముఖ్య ఉద్దేశమన్నారు. షీ టీంకు ఫిర్యాదు చేయాల్సిన వారు 100, 1930 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రోటరీ క్లబ్ (జేమ్స్) అధ్యక్ష, కార్యదర్శులు భూలోకం విజయ కాంతరావు, బంగారు వీర బ్రహ్మం, ప్రాజెక్టు చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు ఫణి, రామచందర్, షీ టీం కానిస్టేబుళ్లు నాగరాజు, హరిత పాల్గొన్నారు.

మొదలైన శిశిర నవరాత్రి ఉత్సవాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యాల్ కల్ రోడ్ లలితాంబ ఆలయంలో శనివారం నుంచి శిశిర నవరాత్రి ఉత్సవాలు(రాజ శ్యామల) మొదలయ్యాయి. ఈ నెల 18 వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. సమస్త ధార్మిక ఆస్తిక భక్తజనులు మాఘమాస శిశిర నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,300	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	59,477	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	50	60
పుదీనా	25	50	చిక్కుడుకాయ	50	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఈగల్ (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	యాత్ర-2 (తెలుగు) - 1.30, 10.35 అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్ (తెలుగు) 4.35, లాల్ సలామ్ (తెలుగు) 7.35
స్క్రీన్-3	హనుమాన్ (తెలుగు) - 7.25 లాల్ సలామ్ (తెలుగు) - 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-2	తేరి బాతోమే (హిందీ) - 12.30 హనుమాన్ (హిందీ) - 3.40, ఈగల్ (తెలుగు) - 7.00, 10.20
స్క్రీన్-3	యాత్ర-2 (తెలుగు) - 10.25, 4.20, 7.15, 10.10
స్క్రీన్ -4	కెమెరామెన్ (తెలుగు) - 12.25 తేరి బాతోమే (హిందీ) - 3.40, 6.50, 10.00
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	కిస్మత్ (తెలుగు)
లలితామహల్	ఈగల్ (తెలుగు)
విజయ్	లాల్ సలామ్ (తెలుగు)- 11.15, 6.15 యాత్ర-2 (తెలుగు) - 2.15, 9.15

చిన్నతనంలోనే క్రమశిక్షణ నేర్పించాలి





మోపాల్(నిజామాబాద్‌రూరల్): పిల్లలకు చిన్నతనం నుంచే విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణ నేర్పించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ హెచ్ఎం నర్ర రామారావు సూచించారు. శనివారం నగరశివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ప్రెసిడెన్సీ స్కూల్ 28వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నర్ర రామారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్లలు కూడా మగ పిల్లలతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని, వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఇలాంటి పాఠశాలలో చదివించడం విద్యార్థుల అదృష్టమని, వారు చదువుతోపాటు సంస్కారం నేర్చుకుని భవిష్యత్‌కు బంగారు బాట వేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు తయారు చేసిన కళాకృతులను ప్రదర్శించారు. ఫుడ్ స్టాల్‌కు వచ్చిన డబ్బులను ఐటీఆర్‌ఆర్‌టీడీడీ అనే సేవా సంస్థకు వితరణ చేశారు. అలాగే చదువు, ఆటల పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. పాఠశాల చైర్మన్ శమంత, డైరెక్టర్ నల్ల శ్రావ్య, హెచ్ఎం పవన్ కుమార్ పాల్గొన్నారు.

వందేమాతరం పాఠశాల వార్షికోత్సవం



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని వందేమాతరం ఉన్నత పాఠశాల 42వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణుడు, ఎస్ఆర్ఐ మెడికల్ కాలేజీ అండ్ జూనియర్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ కొండ్రగుంట బుచ్చయ్య(అమెరికా) హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులను, పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. వేడుకల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఎస్.జయసింహగౌడ్, డిచ్‌పల్లి ఎంఈవో పి.రాజగంగారాం, కరస్పాండెంట్ మాథ్యూస్, పాఠశాల ప్రిన్సిపాల్ విక్రాంత్, తదితరులు పాల్గొన్నారు.

మంచి విద్యతోనే మంచి భవిష్యత్తు

నిజామాబాద్ అర్బన్: మంచి విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని రక్షణ శాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ బాలలత అన్నారు. శనివారం నగరంలోని అభ్యాస పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.